అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 503 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 24-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/

# బానిస మనస్తత్వాలు... కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

-మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలు

-విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ



కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు.

# ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ !

తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్, సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్, గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్, సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్, హైదరాబాద్ ఎస్పీ డీసీపీగా చైతన్యకుమార్ నియమితులయ్యారు.







యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీనరసింహస్వామి 9 క్షేత్రంలోని ప్రధాన ఆలయ స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11: 36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఋుత్ష్ర =వసఽఎ%) యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దేశంలోనే అత్యంత ఎత్తయిన స్వర్ణ విమాన గోపురంగా రికార్డులకెక్కింది. అంతకుముందు యదాద్రి ఉత్తర రాజగోపురం నుండి ప్రధాన ఆలయంలోకి సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రవేశించారు. వారికి ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తర్వాత స్వర్ణ దివ్య విమాన గోపురం వద్దకు సీఎం చేరుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, ఫిబ్రవరి 23: పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు.




# యుజీసీ నెట్ ఫలితాలు విడుదల

న్యూ ఢిల్లీ యుజీసీ నెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత కోసం ఏటా 2సార్లు యూజీసీ నెట్ అర్హత పరీక్షను నిర్వహిస్తుంది మొత్తం 85 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు జరుగుతుండగా.. యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఫలితాలు ఆదివారం ఉదయం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది.



## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విజయవాడ: రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విజయవాడ: రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడారు. మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు .. కూటమి ప్రభుత్వం గఫ్ఫాలు కొడుతుందని వైఎస్ షర్మిల చెప్పారు. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం .. లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారని వాపోయారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారని చెప్పారు. నిజంగా రాష్ట్ర రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.26 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా.. ధరల స్థిరీకరణ నిధిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతు విలవిల లాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని వైఎస్ షర్మిల అన్నారు.గిట్టుబాటు ధర, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. మార్కెట్‌లో కేజీ టమాట రూ.15లు పలుకుతుంటే .. రైతుకు కిలో రూ. 3 నుంచి రూ. 4లు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి



పెట్టిన చోట రూ. 50 వేలు కూడా ఆదాయం లేదంటే .. టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## కోహెడలో నిర్మించబోయే నూతన మార్కెట్ కి
# త్వరలో అనుమతులు మంజూరు చేస్తాం.





**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తాం.**

**-ఆసియా ఖండంలోనే అధునాతన సమీకృత మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తాం.**

**-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె.సురేంద్రమోహన్ (ఐఏఎస్)వెల్లడి.**

**-ప్రభుత్వ ఆదేశాలతో నూతన మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్.**

**-పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కోహెడ ప్రాంతంలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ ను ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ గా నియమితులైన కె.సురేంద్రమోహన్ (ఐఏఎస్) గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి పాలకవర్గం. సంబంధిత అధికారులతో కలిసి అట్టి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. డి.పి.ఆర్ ప్లాన్ ప్రకారం ఎక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించాలో అట్టి ప్రాంతాన్ని చూడడం జరిగింది.అనంతరం బాటసింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం, అధికారులతో కలిసి అక్కడ చేపడుతున్న క్రయవిక్రయాలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది. ఏయే ప్రాంతాల నుండి ఎలాంటి దిగుమతులు వస్తున్నాయో ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఎగుమతులు జరుగుతున్నాయో స్వయంగా వర్తకులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా మార్కెట్లోకి వచ్చే రైతులను వినియోగదారులను కలుసుకొని వారు ఎదుర్కొనే సమస్యలను వినడం జరిగింది. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్ర మోహన్ (ఐఏఎస్) మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నదని త్వరలో మన





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని.. కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. కోహెడ మార్కెట్లో పండ్లు, పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, మాంసాహార ఉత్పత్తులు, పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు. దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, నరసింహ, జైపాల్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, గణేష్ నాయక్, వెంకటేశం గుప్తా, ఇబ్రహీంతోపాటు సిబ్బంది హర్ష, రాజ్ కుమార్, శ్రీనివాస్, విజయ్, మురళి, నయీమ్, శ్రీశైలం, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని స్వామికి
# అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీనరసింహస్వామి 9 క్షేత్రంలోని ప్రధాన ఆలయ స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11: 36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్ష్ర =వననఎ%) యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దేశంలోనే అత్యంత ఎత్తయిన స్వర్ణ విమాన గోపురంగా రికార్డులకెక్కింది. అంతకుముందు యదాద్రి ఉత్తర రాజగోపురం నుండి ప్రధాన ఆలయంలోకి సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రవేశించారు. వారికి ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తర్వాత స్వర్ణ దివ్య విమాన గోపురం వద్దకు సీఎం చేరుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ !

తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు






ఉత్తర్వులు జారీ అయ్యాయి.హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్,హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్,సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్,సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్,గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్,సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి,ఇంటలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్,హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా చైతన్యకుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు.



## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి





## యుజీసీ నెట్ ఫలితాలు విడుదల

న్యూ ఢిల్లీ యుజీసీ నెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ , వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత కోసం ఏటా 2సార్లు యూజీసీ నెట్ అర్హత పరీక్షను నిర్వహిస్తుంది మొత్తం 85 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు జరుగుతుండగా.. యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఫలితాలు ఆదివారం ఉదయం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది.పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎన్టీయే తెలిపింది. యూజీసీ నెట్‌కు సంబంధించిన 'కీ' ఫిబ్రవరి 3న విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 6.49 లక్షల మంది హాజరవ్వగా.. , అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం 5,158 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ అడ్మిషన్‌కు 48,161 మంది, పీహెచ్‌డీ కోసం 1,14,445 అర్హత సాధించారు .



## కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు
### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, ఫిబ్రవరి 23: పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు.

## బానిస మనస్తత్వాలు...
# కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

**-మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలు**

**-విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ**

కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు.విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని, తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు. మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన బచ్చలకూరి నాగరాజు...



అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగ రమణయ్య మనవడు మనవరాల నూతన వస్త్రాలంకరణ మరియు పంచకట్టు వేడుకకు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు హాజరై చిన్నారులు తేజస్విని - ఉదయకుమార్ లను ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## స్వామివారి గర్భాలయానికి ఏసీ బహుకరణ




అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి జమలాపురం దేవస్థానం స్వామివారి గర్భాలయానికి హైదరాబాద్ పట్నానికి చెందిన కె.వి.ఆర్ ప్రసాద్ ఏసిని ఆదివారం దేవస్థానం ప్రధాన అర్చకులకు అందజేశారు. వారికి దేవస్థానం తరపున స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. దాతలు మాట్లాడుతూ 40 వేల రూపాయల విలువగల ఏసీ ని స్వామివారి సంకల్పంతోని దేవస్థానానికి అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయ కుమారి, అర్చకులు ఉప్పల రాజీవ్ శర్మ ,మారుతి రఘురామ కృష్ణ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జ్ పనులను పరిశీలించిన ఆర్ఎస్పి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలం అందవెల్లి వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రిడ్జి కూలిపోయి ఏడాది గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తికాక పోవడం బాధాకరం అన్నారు. బ్రిడ్జి కోసం వేసిన అప్రోచ్ కొట్టుకుపోయేలా ఉందని, అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తుందన్నారు. నాసిరకం నిర్మాణ పనులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



## రోడ్లపైనే వృథాగా నీరు





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్ వద్ద మిషన్ భగీరథ పైప్ పగిలి నీరు వృథాగా పోతోంది. గుట్టపై నుంచి నీరు ప్రధాన రహదారికి చేరుకోగా రోడ్డు జలమయమై ప్రజలు, వాహనదారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం వాటర్ ట్యాంక్ వద్ద నీళ్లు వృథాగా పోగా నేడు ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద ఈ పరిస్థితి ఏర్పడింది. పైపులైన్ బాగు చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్.

**-పాస్ బుక్ ఉంది అపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్.**

**-అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం**

**-విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు**




అక్షర విజేత ఖమ్మం :

తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం అరేంపు ల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును అశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# యువత క్రీడాలలో చురుగ్గా పాల్గొని రాణించాలి.

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :

వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్త్యవత్ రాజు నాయక్ అధ్యక్షతన యువతకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిచారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్త్యవత్ రాజు నాయక్ వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి యువత క్రీడా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని రాణించాలని సూచిస్తూ, క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో యాచారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్, యువ నాయకులు జెర్కొని రాజు, మడుపు శివ సాయి, పాతూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# కరాటే ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన ఇబ్రహీంపట్నం విద్యార్థులు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కరాటే ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ కరాటే అసోసియేషన్ అధ్యక్షురాలు రుద్రమదేవి, తెలుగు సినీ హీరో సుమన్, విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ మంకాల అశోక్ మాట్లాడుతూ 90 మంది విద్యార్థులు పాల్గొనగా పోటీలో ఎవరికి వారే తమ సత్తాను చాటడం జరిగింది. ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ హై స్కూల్, మంచాల, ఆరుట్ల, లింగంపల్లి, పోల్కంపల్లి,



మేడిపల్లి నుంచి ఎన్.పూజ, వైష్ణవి, వెన్నెల, మారు శ్రీ, వైశాలి, కీర్తి, నవ్య, త్రివేణి, భార్గవి, దీక్షిత, చంద్రిక, సాయి పూజ, శ్రావణి, అమృత, మౌనిక, పూజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్య సంస్థలను గుర్తింపు రద్దు చేసేంతవరకు దశల వారి కార్యక్రమాలు పిలుపు

**-ఖమ్మం విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :

ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పిడిఎసు యు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎసు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యోగా నందిని విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన ప్రతి ఒక్కరి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మార్కులు, ర్యాంకుల పేరుతో విద్యార్థుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఒత్తిడికి గురి చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ప్రత్యక్షంగా విద్యార్థుల చావులకు కారణమవుతున్నారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ జిల్లా విద్యాధికారులు, ఇంటర్మీడియట్ బోర్డు కనీసం శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే డబ్బులకు లాలుచపడి విద్యార్థుల మరణాలకు ప్రభుత్వాలు కూడా కారణమవుతున్నాయి. ఒక కళాశాల పేరుతో పర్మిషన్ తీసుకుని 4 లేదా 5 బ్రాంచ్ లను అక్రమ పద్ధతుల్లో తెరిచి ఇంటర్మీడియట్ బోర్డ్ నామ్స్ ను పాటించకుండా, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నాణ్యమైన భోజనాన్ని కూడా అందించకుండా విద్యాబోధనలను నిర్వహిస్తున్నారు. సంస్థ ఎదుగుదల,పేరు కోసం విద్యార్థులను క్లాస్ రూములలో అవమానకరంగా మాట్లాడడం, విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టకపోతే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం




జరుగుతున్న డిఐఈఓ పట్టించుకోకపోవడం జరుగుతోంది.ఈ సంస్థలో మరణించిన విద్యార్థుల మృతి పట్ల న్యాయ విచారణ జరిపించి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలు రద్దయేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని, డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని,నూతన జాతీయ విద్యా విధానం 2020 ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో పిడిఎసు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ గాంధీ,సాగర్,కిరణ్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

24 సోమవారం ఫిబ్రవరి 2025

# సూర్య (సక్సెస్) హైస్కూల్లో అద్వితీయ సైన్స్ ఎక్స్ పో








## -పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించిన విద్యార్థుల తల్లిదండ్రులు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**

స్థానిక సూర్య (సక్సెస్) హైస్కూల్లో ఆదివారం అద్వితీయమైన సైన్స్ ఎక్స్ పోను ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఎక్స్ పో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు సందర్శకుల ప్రసంశలు పొందింది. సూర్య (సక్సెస్) హైస్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి నాగేశ్వరరావు అభిరుచి మేరకు సైన్స్ పో ఆవిర్భవించింది. విద్యార్థులకు అనేక విషయాలలో జర్నల్ నాలెడ్జ్ పెంపొందించడానికి ప్రణాళికబద్ధంగా వివిధ కార్యక్రమాలతోపాటు విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై కూడా ద%-%ష్టి సారించి ఆ మేరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించిన క్రమంలో ఈ సైన్స్ ఎక్స్ పో ను కూడా హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. స్కూల్ డైరెక్టర్ కళ్యాణి, ఇన్ చార్జిలు కలియర్, రమ్య లతోపాటు సైన్స్ ఎక్స్ పో టీచర్లు నిఖత్, అష్రఫ్, రేష్మా, అనురాధా, సాజిద, శైలజ పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులందరు కలసి సుమారు 180కు పైగా ప్రాజెక్టలను రూపొందించి ఎక్స్ పోలో ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ లలో ఎక్కవగా అందరికి.. డ్రిప్ ఇరిగేషన్, మిని రోబోటిక్, ష్నో హౌజ్, బ్లైండ్ మెన్ స్టిక్, ఏటిఎం, రోడ్డు యూ టర్న్, టోల్గేట్స్, చారిత్రక ప్రదేశాలు, తాజ్ మహల్, చంద్రయాన్-3, విక్రమ్ సౌరబాయి స్పేస్ స్టేషన్, చాక్లెట్, బేకింగ్ మిషన్లు, ఎంమ్మార్ఐ మిషన్, సేవ్ ఎర్త్, నర్వస్ సిస్టమ్, వాటర్ లెవల్ ఇండికెటర్, ఫైర్ డిటెక్టర్, తదితర అనేక విశేషమైన ప్రాజెక్ట్ ల ప్రదర్శన చేపట్టిన విద్యార్థులకు సందర్శకులు అభినందనలు తెలిపారు. ప్రాజెక్ట్ లు ప్రదర్శించడంతోపాటు ఆయా ప్రాజెక్టుల గురించి వివరించిన తీరు కూడా అందరిని ఆకట్టుకుంది. అదే సమయంలో పాఠశాల సూర్య (సక్సెస్) హైస్కూల్ ఇటువంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవగాహన పరుస్తున్న అంశం విద్యాలోకంలో మంచి గుర్తింపుతోపాటు ఒక గౌరవాన్ని సంపాదించుకుంది. కేవలం ఫీజులు మీదనే ద%-%ష్టి పెట్టే పలు పాఠశాలలు సూర్య (సక్సెస్) హైస్కూల్ ఏర్పాటు చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు మిగతా పాఠశాలల్లో కూడా స్ఫూర్తినిచ్చే విధంగా ఉందని పలువురు విద్యార్థి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈ సైన్స్ ఎక్స్ పోలో అతి చిన్న కదిలే ప్రాజెక్ట్ మైలిటిల్ చెఫ్ అని చెఫ్ డ్రస్ తో చెఫ్ సామగ్రిని డ్రెస్ మీద అలంకరించుకున్న బాలిక అందరిని ఆకర్శించింది.

# సామినేని నాగమణికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ





## -మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**అక్షర విజేత ముదిగొండ :**

ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు ర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనీయాకుల వీరాస్వామి, కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి





## -అవగాహనా సదస్సులో డేవిడ్ రాజు, మధుకర్

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-**

మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు. పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలను, కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్, టిజిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వరావు, బాబు, మోహన్‌రావు, జెవిఆర్, బొక్కా దయాకర్, అనిల్, అంబేద్కర్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పంటించుకుని ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్య

**అక్షర విజేత కొండపాక**

ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అందించిన వివరాల ప్రకారం... హైదరాబాదు నుంచి ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు అందులో ఒకరు ఆడ మరొకరు మగ కలిసి తిమ్మారెడ్డిపల్లి శివారులోని హొటల్స్ వద్ద శనివారం రాత్రి దిగారు. రోడ్డుకు కొంత దూరంలో చెట్ల పొదల మధ్యన వారి వెంట తెచ్చుకున్న కిరోసిన్ ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నారు. అక్కడ ఒక్కసారిగా మంటలు రావడంతో పరిసర ప్రాంతంలోని స్థానికులు గమనించి వెంటనే నీటితో ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.అందులో ఆడమనిషి అక్కడికక్కడే మృతి చెందగా మగ మనిషిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు.తదుపరి మృతుల వివరాలు తెలుసుకునగా వారి బ్యాగులలో గల ఆధార్ కార్డుల ద్వారా తెలిసిన వివరాలు ప్రకారం సిద్దిపేట సాయి విద్యానగర్ కాలనీ కి చెందిన శిరోద్కర్ లక్ష్మి (65) భర్త పేరు చందుగా , రంగారెడ్డి జిల్లా మేడిపల్లి ఘట్కేసర్ గవర్నమెంట్ స్కూల్ దగ్గర ఆదర్శనగర్ చెందిన టెక్లేకర్ శ్రీధర్ (44) తండ్రి నర్సోజి అని సమాచారం ఉంది. ఇట్టి వ్యక్తులను గుర్తుపట్టిన వారు తొగుట సీఐ లతీఫ్ ఫోన్ నెంబర్ 8712667342, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ ఫోన్ నెంబర్ 8712667345 లకు సమాచారం ఇవ్వాలని కుకునపల్లి ఎస్సై పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన వివరించారు.





## డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి..

## -జిల్లా కలెక్టర్ కు కాలనీవాసుల విజ్ఞప్తి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**

వనపర్తి, డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల ముత్యంపేట గ్రామానికి చెందిన పంజాల రమేష్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంటా నాయకులు ఆనంద రెడ్డి,ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,ముత్యం శంకర్ గౌడ్,తిరుపతి హరినాథ్,ప్రకాష్ రెడ్డి,మేక లక్ష్మణ్,వొళ్ళల్ల మల్లేశం పాల్గొన్నారు.

# సూర్య భగవాన్ కి అష్టోత్తర పూజలు...





**అక్షరవిజేత,భీమవరం :**

మాఘమాసాన్ని పురస్కరిం చుకుని ఆదివారం భీమవరం మెంటేవారి తోటలోని విజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో సూర్య భగవాన్ కి అష్టోత్తర పూజలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్ పట్టణానికి చెందిన బొల్లం దుర్గారావు, ఉమాదేవి దంపతులచే సూర్య భగవానుడికి పూజ కార్యక్రమాలు, సూర్య భగవాన్ కి అష్టోత్తర పూజ నిర్వహించారు. అనంతరం హొమం, పరవన్నం నైవేద్యం సమర్పణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ జిల్లాఅధ్యక్షులుగా సాల్మన్ రాజు మరియు యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులుగా బొక్కిస రాజేష్.నియామకం..

**అక్షరవిజేత,భీమవరం:**





పశ్చిమగోదావరి జిల్లా ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయినాథరెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా ప్రజా సంకల్ప వేదిక రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ జిల్లా అధ్యక్షులుగా ముస్కోడి సాల్మన్ రాజును, పశ్చిమగోదావరి జిల్లా పశ్చిమగోదావరి జిల్లా యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులుగా బొక్కీస రాజేష్ ను, ఆదివారం నాడు గిద్దలూరు ప్రజాసంకల్ప వేదిక ఆఫీసులో నియామక పత్రం సాల్మన్ రాజుకు, రాజేష్ కు రాష్ట్ర అధ్యక్షులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు ఉప్పల నరేష్, ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంగళ వెంకటేష్, పలువురు నాయకులు మీడియా ప్రతినిధులు సాల్మన్ రాజుకి రాజేష్ కి అభినందనలు తెలియజేశారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం




## ప్రచారం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల బిజెపి నాయకులు ఆదివారం పట్టబద్రుల వద్దకు వెళ్లి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,కెల్లెటి రమేష్,బొమ్మెన పరమేష్,సంకుర్తి తిరుపతి పాల్గొన్నారు.

## మినీ వోగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..



**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం మెంటే వారి తోట లోని బైపాస్ రోడ్డులో మినీ వోగ్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. చిన్నారులకు కావాల్సిన అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభించే విధంగా షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మినీ వోగ్ మేనేజింగ్ పార్టనర్స్ ఏలుబండి ప్రశాంత్, బాబీ కాసిన మాట్లాడుతూ చిన్నారుల కోసం అన్ని రకాల సాఫ్ట్ టాయ్స్, టెడ్డి బెర్స్ ఆర్టిపిసిల్స్, బేబీ కేర్, డెకరేషన్ ఐటమ్స్ ప్లాంట్స్ మరెన్నో లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, ఆకుల సాయి బాబు, కాసిన గోపాలకృష్ణ, ఎలుబండి శ్రీనివాసరావు, సురేష్, ప్రశాంత్, అంకిత్, గన్నాబత్తుల సతీష్, మెంటే వారి తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు...



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

ఆదివారం భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా ఈరోజు దేవరకొండ పట్టణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించి పులి సరోత్త%శీ% మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరడమైనది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఒ బి సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, గంజిహరి,చండీశ్వర్, రెడ్డి శంకర్, కుంభం తిరుపతి గౌడ్, పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోట రాంబాబును సత్కరించిన నవతరం గ్రూప్ సభ్యులు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఇటీవల ఆరోగ్యశ్రీ పథకాన్ని మధిర కె.వి.ఆర్ హాస్పటల్ కు తీసుకొచ్చిన ప్రముఖ వైద్యులు కోట రాంబాబుకు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం నవతరం గ్రూప్ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. నవతరం గ్రూప్స్ అధ్యక్షులు కోటా లోకేష్ మాట్లాడుతూ ఈ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమని సంతోషం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు చేయించుకోలేనివారు అతి సమీపంలో కెవిఆర్ హాస్పటల్లో ఉండటం హర్షించదగ్గ విషయం అని అందుకు ప్రముఖ కె.వి.ఆర్ హాస్పటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు,గద్దల అనుష్ కుమార్, సగ్గుర్తి వెంకటేష్,పుల్లారావు, వెంకటేష్,సందీప్,ప్రేమ్ కుమార్, ఆకాష్, విష్ణు, ఉదయ్, అశోక్ ,సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# సాహిత్యం సమాజ వికాసానికి దోహదం చేస్తుంది

**-ఉదయసాహితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి**

**-కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రధానం**

**అక్షర విజేత ఖమ్మం :**

సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, యుగ్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం



ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి,తులసివెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కోరం కనకయ్య, మేకల మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి :**

కామేపల్లి మండల కేంద్రం లోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల కమాన్ కుంట వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, చిన్నతనం నుండి ధర్మంతో ప్రవర్తించడం, మూడవిశ్వాసాలను, హింసను వ్యతిరేకించడం, తప్పు చేస్తే ఎలాంటి వారినైనా ఎదిరించాలని నిరూపించి తన దైవభక్తితో సాక్షాత్తు దేవతను ప్రసన్నం చేసుకోవడం, చాలా గొప్ప విషయమని, బాల్యంలో ఎన్ని అవమానాలు కష్టాలు ఎదురైనప్పటికీ, తన జాతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహా వ్యక్తి అని, అందుకే మనమంతా ఈరోజు సంతు సేవాలాల్ మహారాజ్ ను దాదాపు మూడు శతాబ్దాలు అయినప్పటికీ ఈనాటి వరకు కూడా ఒక దైవంగా భావించి వేడుకలు జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తపరిచారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలాన్ని దానం ఇచ్చిన దాత వీరబోయిన మదార్ దంపతులనుఅభినందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, బానోత్ సుజాత, అజ్మీర సుశీల భాయ్ కార్యక్రమ నిర్వాహకులు ఆంగోత్ రమేష్ సాధు, జరపల రామారావు అజ్మీర రాందాస్ భూక్య శ్రీను అజ్మీర హరి బాదావత్ శ్రీను అజ్మీర రాజు భూక్యా సుమన్, అజ్మీర్ అర్జున్ అజ్మీర్ బన్సీ, అజ్మీర లక్ష్మణ్ రమేష్ అజ్మీర బద్రు, పూజారులు గుగులోతు బిచ్చ మరియు లంబాడ గిరిజన సంఘం నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకు బిజెపి తీవ్ర విఘాతం కలిగించింది

**-లేబర్ కోడ్ల తో కార్మికుల హక్కులకు విఘాతం.**

**-ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి నరసింహ.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

కేంద్రం నాలుగు లేబర్ కోడుల అమలుతో కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. వనపర్తి ఏఐటీయూసీ జిల్లా ఆఫీసులో కే శ్రీరామ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి ఏప్రిల్ ఒకటి నుంచి అమలుకు పూనుకుందన్నారు. పారిశ్రామికవేత్తలకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కోడులను తెచ్చిందన్నారు. కోడ్లను అమలు చేస్తే కార్మికులుసమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. ప్రస్తుతం కార్మికులు రోజుకి ఎనిమిది గంటలు పని చేస్తున్నారని 12 గంటలు పనిచేయవలసి వస్తుందన్నారు. వందమంది సభ్యులు ఉంటేనే సంఘం ఏర్పాటు చేసుకోవలసి వస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి రంగంలోమంది కార్మికులు లభించరన్నారు.లేబర్ కోడ్లఅమలును దేశంలోని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయన్నారు. బిజెపి కి అనుబంధ కార్మిక సంఘమైన బిఎంఎస్ కూడా రెండు కోడ్ల అమలను వ్యతిరేకిస్తోందన్నారు. కార్మికులు ఏఐటీయూసీ కింద సంఘటితమై పోరాడాలన్నారు. మార్చి 29, 30 తేదీల్లో ఏఐటీయూసీ క్లాసులను వనపర్తి లో



నిర్వహించాలన్నారు భవనిర్మాణ కార్మిక సంఘం హమాలీ సంఘం జిల్లా మహాసభలను వనపర్తి లో జరపాలన్నారు. ఏఐటీయూసీకి జిల్లాలో చైతన్యవంతమైన బలమైన నాయకత్వం ఉందన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను సమీకరించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న సంఘాలలో అధికంగా కార్మికులను చేర్చి బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల పరిస్థితిని సమీక్షించారు. ఏఐటియుసి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కే మోష ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, , ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శులు శ్యాంసుందర్, లక్ష్మమ్మ, గౌరవ అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు బహుజన కులాల ఉద్యమాలకు దిక్సూచి కావాలి

**-మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

బహుజన ఉపాధ్యాయ ఎన్నికల అభ్యర్థి పూల రవీందర్ గెలుపు బహుజన కులాల ఉద్యమాలకు దీక్షుసూచి కాగలదని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రములో కీర్తి శేషులు నల్లెల కుమారస్వామి గృహములో ఆదివారం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశములో నిర్వచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ హాజరై మాట్లాడుతూ బహుజన కులాల ఐక్యత రాజ్యాధికారం కారం వైపు అడుగులు వేయాలని దీనికి పూల రవీందర గెలుపు చిహన్నం కావాలని అన్నారు. బీసి ఉద్యమాలు రాజి పడుతూ ఉద్యమాలు గతములో నడిపారని ఇక ఆ ఉద్యమాలకు చమర గీతం పాడి కసి పట్టుదల సమస్య సాధనకు తిరుగు లేని పోరాటలకు సిద్ధం అవుతున్న తరుణం లో మ్మెల్సీ ఎన్నికలు



వచ్చాయాని ఈ ఎన్నికలలో బీసి వాదాన్ని గెలిపించు కోవలిసిన అవసరముందని అన్నారు. బీసీ లు ఎస్సి, ఎస్ టీ లు ఒక్కటి కావలిసిన అవసర మున్నదని ఈ ఎన్నికల గెలుపుతో ఆ ఉద్యమాలకు ఊపు ఇచ్చిన వారం అవుతామని అన్నారు. జండాలు ఏజండాలు ప్రక్కన పెట్టాలనీ, బహుజన వాదం వైపు అడుగులు వేసి పూల రవీందర్ గెలుపు తొలి మెట్టు కావాలన్నారు. ఈ సమావేశం గంద్రత్ విజయాకర్, నల్లేల భరత్ కుమార్, గుండ బిక్షపతి, పౌడల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైల్డ్ స్క్వేట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు.





**అక్షరవిజేత,భీమవరం :**

విద్యా వైద్య వాణిజ్య , మర్చంట్ వ్యాపార రంగాల్లో భీమవరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఎన్నో కార్పొరేట్ స్థాయి సంస్థలు భీమవరంకు తరలి వస్తున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం యూత్ క్లబ్ రోడ్డులో వైల్డ్ స్క్వేట్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. స్టోర్ హెడ్ దూది రాము మాట్లాడుతూ అన్ని బ్రాండెడ్ ట్రాక్స్, టీ షర్ట్స్, షర్ట్స్, క్యాప్స్, స్పోర్ట్స్ వేర్, యాక్స్ సిరిస్ లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, చింతలపాటి బంగర్రాజు, జంపన సాయి వర్మ, డిఎస్ఎన్ రాజు, పిప్పళ్ల తేజ, బొలిశెట్టి నవీన్, దూది కుమార్, దూది బాబీ, ముత్యాల రఘు, మల్లు మణికంఠ, కొప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల (హాస్టల్ వెల్ఫేర్) ఫోరం, ఆధ్వర్యంలో ఏలూరి కి ఘన సన్మానం





**అక్షర విజేత ఖమ్మం:**

తెలంగాణ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ను ఈరోజు ఖమ్మం నగరంలోని వారి నివాసం వద్ద, 2025-2028 సంవత్సరాలకు గాను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల (హాస్టల్ వెల్ఫేర్) ఫోరం, ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష, కార్యదర్శులు మరియు వారి కార్యవర్గం, ప్రాథమిక సభ్యుల ఇబ్బందులను, సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం మీకు ఉన్నందున మీ బాధ్యతలను మీరు సక్రమంగా నిర్వర్తిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల (హాస్టల్ వెల్ఫేర్) ఫోరం,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్స్ ఎండి.అస్లాం, ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఉపాధ్యక్షులు కే.వీరభద్రరావు, ఎం.కోమలి, జాయింట్ సెక్రటరీలు పి.మాధురి, ఎన్.నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.నాగమణి, ఆఫీస్ సెక్రటరీ టి.స్టాలిన్, ఈసీ మెంబర్స్ ఎం.వెంకటకృష్ణ, జై.నరసింహారావు, బి.వసంత, జి.కరుణాకర్, జి.వరలక్ష్మి, అబ్దుల్ ముఖిత్, తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క







**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు లీలా గార్డెన్ లో హన్మకొండ డీఎం హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధవరులను ఆశీర్వదించారు.అనంతరం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో తొడుసు వేణు యాదవ్ వివాహానికి, నర్సింగపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుణ్యమూర్తి సంపత్ చెల్లలు వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క.మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు

## -రఘునాథపల్లిలో ఉచిత వైద్యశిభిరంకు విశేష స్పందన







**అక్షర విజేత:రఘునాథపల్లి**

జనగామ జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200 మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గుండం జాతరకు మంత్రి సీతక్కకు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేసిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా,ఈనెల 24 నుండి, 30వ తేదీ వరకు జరుగు ఆలయ వేడుకలకు మంత్రివర్యులు సీతక్కకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేసిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి డాక్టర్ సీతక్క. తప్పకుండా మహాశివరాత్రి వేడుకలో పాల్గొంటారని హామీ ఇచ్చారు. ఇటీవల ఆలయ అభివృద్ధి, నూతన రేకుల షెడ్డు నిర్మాణ పనుల కొరకు 20 లక్షల రూపాయలు అడగగానే ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపినారు. ఆలయ అభివృద్ధి కి సంబంధించిన పనులు మరమ్మత్తులు పూర్తి చేసి అట్టి వివరాలు మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్ తో పాటు, గ్రామ కమిటీ నాయకులు వద్ధీ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నారక్క పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత నల్లబెల్లి**

నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీపతి యశోద మృతి చెందగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబ సభ్యులకు 5.500 రూపాయలను ఆర్థిక సహాయం చేసిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్ నాయకులు తిప్పని లక్ష్మీనారాయణ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసబ్ నాయకులు చిందం కుమారస్వామి అత్తే నవీన్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు మామిడి కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు కుడుతాల గుణశేఖర్ కోడూరు రాజశేఖర్ కావటి గణేష్ పాల్గొన్నారు

# సమస్యలపై అవగాహనా ఉన్న అభ్యర్థి నరేందర్ రెడ్డి -మోహన్ రావు పేటలో ఎమ్మెల్సీ ప్రచారంలో జువ్వడి కృష్ణారావు యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ సరికేల నరేష్ మాజీ కోరుట్ల యూత్ కాంగ్రెస్



## అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

కరీంనగర్ -మెదక్ -నిజామాబాదు -ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ అధినేత వూట్కూరు నరేందర్ రెడ్డి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు మోహనరావుపేట లో పట్టభద్రులను కలిసి ఓటర్ల ను అభ్యర్తించి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డి గెలిస్తే సంక్షేమ అభివృద్ధి పథకాలు మరియు విద్య, వైద్యం, మరియు ఉపాధి అవకాశాల కల్పన కు కృషి చేస్తారన్నారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రటరీ సరికేల్ల నరేష్, మాజీ ఎంపీటీసీ కారుకూరి నర్సయ్య,ఆర్మూరి గంగాధర్, సందిరెడ్డ్ అనంత రెడ్డి, నాగులపెల్లి జై రెడ్డి,పత్తిపాక రాజు, సంద మహేష్,బొడ్డు మల్లేశం,జాగర్ల మహేష్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య ,పూదరి నర్సయ్య,గుండవేణి రాజలింగం,శనిగరపు వినోద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దాం



**అక్షర విజేత నల్లబెల్లి**

శ్రీరాజరాజేశ్వర స్వామి నల్లబెల్లి ఆలయ ధర్మకర్త తాటిపల్లి రవిందర్ గుప్తా ఆలయ కమిటీ, భక్తులు సమన్వయంతో పని చేస్తూ ఈ నెల 26,27వ తేదీల్లో మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలను శ్రీ విజయవంతం చేయాలని దేవాలయం ధర్మకర్త తాటిపెల్లి రవిందర్ గుప్తా కోరారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై భక్తులతో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ ఉత్సవాల్లో వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ అర్చకులు పెండోట మురళీ మోహనాచార్యులు ప్రత్యేక అర్చన పూజా నిర్వహించగా భక్తులు పాల్గొని దేవున్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీని ఆలయ ధర్మకర్త ప్రకటించి శాలువాలతో సన్మానించారు. అధ్యక్షుడిగా గందె శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా సుధగాని ప్రమోద్, కోశాధికారిగా మార్తా మార్కేండయ్య, ఉపాధ్యక్షుడిగా గుమ్మడి వేణు, సహయ కార్యదర్శిగా బత్తిని మహేష్, సభ్యులుగా గుగ్గిళ్ల శ్రీనివాస్, పిన్నింటి మధుకర్ రెడ్డి, గంగిశెట్టి నాగభూషన్, నానబోయిన రాజారాం, సట్ల శ్రీనివాస్, రామిని సంతోష్ పాండవుల రాంబాబు, పడాల మురళీ, మిట్టగడపల సాంబయ్య, శివనాత్రి శ్రీనివాస్, మాసంపల్లి అఖిల్, బొద్దురెడ్డి ప్రతాప్ రెడ్డి, తడుక వినయ్, ముత్యాల కుమార్, ముత్యాల రాజేందర్, చింతకింది పరందాములు,బొద్దుల నర్సయ్య, సామల వీరన్నలు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికైన కమిటీకి ఆలయా నిర్వహణ బాధ్యత  అప్పగిస్తున్నట్లు ప్రకటించారు.

## సేవలాల్ జయంతి ఉత్సవాలు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్.



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ నియోజకవర్గం 286వ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతి దేవరకొండ ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భోగ బండార్ కార్యక్రమం నిర్వహిస్తూ నైవేద్యం స్వీట్ తో పలహారం ఇస్తూ ఆటపాటలతో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం నాయకులు బంజారా సేవా సంఘం నాయకులు అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష



కామారెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ లో గల  శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించరు. ఈ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ప్రముఖ న్యాయవాది కే సిద్ధ రాములు, పట్టణ ఎస్సై బాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ఎస్ఎఫ్ఐ ఇలాంటి ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన ఎంతగానో పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మొదటిసారి పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్స్ రాయబోతున్నా విద్యార్థిని, విద్యార్థులు  ఈ పరీక్ష రాయడం వల్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు భవిష్యత్తులో ఎవరు నిర్వహించిన విద్యార్థులు పాల్గొవాలని కోరారు. అదేవిధంగా పరీక్షల పట్ల విద్యార్థులకు ఉన్న భయాందోళనలు ఇలాంటి పరీక్షల వల్ల వెళ్ళిపోతాయని కావున ఇలాంటి ప్రతిభా పరీక్షలను కచ్చితంగా విద్యార్థులు వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఏ పరీక్ష కు హాజీరైన 20 నిమిషాల ముందే హాజీరై హాలల్లో కూర్చుంటే అక్కడ ఉన్న పరిస్థితులు అవగాహన కలిగి భయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, ఎం అరుణ్, సాందీపని కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, నితిన్, మణికంఠ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి వర్యులు సీతక్క





**-మహాశివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి.**

**-జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలి**

**-ఆధ్యాత్మిక శోభతో ఘనంగా శివరాత్రి వేడుకలు.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా, వేంకటాపూర్ మండలంలోని, పాలంపేట రామప్ప రామలింగేశ్వర స్వామినీ దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి, 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా,  హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరకు వచ్చే భక్తుల సంఖ్య  దృష్ట్యా పటిష్ట  భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు  భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు, జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు లు చేయడం జరుగుతుందని అన్నారు.  కావున రామప్ప కు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఘట్కేసర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 202వ వారం నిత్య జ్ఞాన పూలమాల కార్యక్రమం నిర్వహించిన ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్






**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో అంబేద్కర్ కూడలి వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 202వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లవంగు రాకేష్ వంజరి (అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్, మేడ్చల్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాకేష్  మాట్లాడుతూ.. 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కుల వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని భారతదేశ స్థితిగతుల దృశ్య భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహా నేత భీంరావు రంజీ అంబెద్కర్ అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 తోనే సాధ్యపడింది. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్,  ప్రపంచంలోనే అగ్రగణ్యుడుగా నిల్చిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశ మానవాళికే మనుగడ అంబేద్కర్, అంబెద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని బహుజన వర్గాలు తెలుసుకోవాలి అని అయన  పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం లికించి మనుషులు అందరు సమానం అని చాటిచెపిన గొప్ప నేత అయన భారత దేశంలో సబండ వర్గాల  హక్కుల కోసం పోరాటం చేసి ఓటు హక్కు సాధించి సామాన్య ప్రజలకి అందించిన గొప్ప నేత అయన, అందుకే ప్రపంచ దేశాలు అయన పూజిస్తున్నారు. ఆయన జీవితం అందరూ తెలుసుకొని ఆయన ఆశయాల కోసం పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ప్రబుద్ధ భారత్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు. మనువాదాన్ని మంటపెట్టి, బ్రాహ్మణిజాన్ని బద్ధల కొట్టి, బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహరాజ్ గారి 395 వ జయంతిని పురస్కరించుకోవడం జరిగింది. శివాజీ మహరాజ్ కి పూలమాల వేసి నివాళులు అర్పించారు.  ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అంబేద్కర్ యువజన సంఘం), బండారి రాందాస్, కె నర్సిగరావు, భద్రి, తల్కా రాములు,  పి.వెంకటేశ్వరరావు, పి.మహేష్, సి.ఆనంద్, సి. వికాస్ , జి. సచిన్ , ఇ. విష్ణు , బి. మధు, ప్రవీణ్, యాకేష్ మరియు తదితరులు పాల్గోనారు.